ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది 12.09.2025 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. 15 వ ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ఈ రోజు ప్రమాణం చేశారు.
2. ప్రధానమంత్రి నరేంద్ర మోది ఈరోజు జ్ఞాన భారతం సదస్సులో పాల్గొంటారు.
3. నేపాల్ లో మధ్యంతర ప్రభుత్వంలో ప్రధానమంత్రి ఎంపిక కోసం చర్చలు కొనసాగుతున్నాయి.
4. దేశంలో అనేక ప్రాంతాల్లో ఈ రోజు భారీ వర్షాలు కురుస్తాయి.

-----------------------

**VP-OATH:** 15వ ఉపరాష్ట్రపతిగా సిపి రాధాకృష్ణన్ ఈరోజు ప్రమాణ స్వీకారం చేశారు న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో ఈ ఉదయం జరిగిన ప్రమాణ స్వీకారోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన చేత ప్రమాణం చేయించారు.

**S/B VICE PREZ**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, మాజీ రాష్ట్రపతి రామనాథ కోవింద్, ఉపరాష్ట్రపతిగా రాజీనామా చేసిన జగదీప్ ధాన్కడ్, అమిత్ షా, రాజ్నాథ్ సింగ్, జెపి నడ్డా, పీయూష్ గోయల్ నితిన్ ఘట్కరి మొదలైన కేంద్ర మంత్రులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈనెల తొమ్మిదవ తేదీన జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో రాధాకృష్ణన్ గెలుపొందారు. ఎన్ డి ఏ అభ్యర్థి అయిన రాధాకృష్ణన్ కు 452 ఓట్లు లభించగా, ఇండీ కూటమి అభ్యర్థి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి సుదర్శన్ రెడ్డిని ఆయన 152 ఓట్ల తేడాతో ఓడించారు.

**NSD**

------------------------------

**PM GYANA BHARATAM**

జ్ఞాన భారతం అంతర్జాతీయ సదస్సులో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ సాయంత్రం పాల్గొంటారు. జ్ఞాన భారతం పోర్టల్ని కూడా ఆయన ప్రారంభిస్తారు. మాన్యు స్క్రిప్ట్ లు,

విలువైన ప్రాచీన పత్రాల డిజిటీకరణ, పరిరక్షణ, ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే ప్రక్రియలను వేగవంతం చేసేందుకు డిజిటల్ వేదికగా ఈ పోర్టల్ ఉపయోగపడుతుంది. ఈ సదస్సులో ప్రధానమంత్రి ప్రసంగిస్తారు. మూడు రోజుల జ్ఞాన భారతం సదస్సు నిన్న ప్రారంభమైంది. మాన్యు స్క్రిప్ట్ వారసత్వం ద్వారా భారత్ విజ్ఞాన వారసత్వాన్ని పునరుద్ధీవం చేయడం అనే ఇతివృత్తంతో ఈ సదస్సు జరుగుతోంది. ప్రముఖ విద్యావేత్తలు వారసత్వ పరిరక్షకులు సాంకేతిక పరిజ్ఞాన నిపుణులు, విధాన నిపుణులు ఈ సదస్సులో పాల్గొని మనదేశంలో ప్రాచీనమైన పత్రాలు తాళపత్ర గ్రంథాల్లో ఉన్న సుసంపన్నమైన విజ్ఞానాన్ని పునరుజీవింప చేసి భౌగోళికంగా విజ్ఞాన స్రవంతి కేంద్ర బిందువుగా వాటిని మార్చేందుకు సంబంధించి చర్చలు జరుపుతున్నారు అరుదైన తాళపత్ర గ్రంథాలు ప్రదర్శించడంతో పాటు వాటి పరిరక్షణ, డిజిటీకరణ, సాంకేతిక పరిజ్ఞానాలు, మెటా డేటా ప్రమాణాలు చట్ట సంబంధామైన నిబంధనలు సాంస్కృతిక దౌత్యం, ప్రాచీన తాళపత్ర గ్రంథాలకు భాష్యం చెప్పడం మొదలైన అంశాల పైన ఈ సదస్సులో చర్చిస్తున్నారు.

**NSD**

------------------------------

**INS Aravali**

ఐఎన్ఎస్ ఆరావళి నౌకను భారత నౌకా దళం ఈరోజు గురుగ్రామ్ లో జలప్రవేశం చేయిస్తుంది. భారత సముద్ర భద్రతను కాపాడేందుకు ఈ నౌక గణనీయంగా దోహదం చేస్తుందని రక్షణ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలియజేస్తుంది. ఆరావళి పర్వత శ్రేణి పేరుపెట్టిన ఐ ఎన్ ఎస్ ఆరావళి నౌక ద్వారా నౌకాదళ సమాచార కమ్యూనికేషన్ మౌలిక సదుపాయాలకు భూతం లభిస్తుంది. నౌకాదళ విభాగాలు రక్షణ మంత్రిత్వ శాఖ ఇతర విభాగాలకు సంబంధించిన సమన్వయానికి తోడ్పడనుంది ఈ కార్యక్రమంలో నౌకాదళ ప్రధాని అధికారి అడ్మిరల్ దినేష్ కే త్రిపాఠి ముఖ్యఅతిథిగా పాల్గొంటారు.

**NSD**

------------------------------

**SERGIO GOR**

భారత అమెరికా దేశాల మధ్య ప్రపంచంలోనే అతి ముఖ్యమైన సంబంధాలలో ఒకటని భారత్లో అమెరికా రాయబారిగా బాధ్యతలు చేపట్టిన సెర్గియో గోర్ అన్నారు అమెరికాలో సినేట్ సభలో కన్ఫర్మేషన్ విచారణకు హాజరవుతూ ఆయన భారత్ ఒక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఆ ప్రాంతానికి ప్రపంచంలో ఇతర ప్రాంతాలపై కూడా ఈ భాగస్వామ్యం ప్రభావం ఉంటుందని చెప్పారు రక్షణ భద్రత సహకారాన్ని మరింత విస్తృతం చేసేందుకు తానూ కృషి చేస్తానని ఆయన చెప్పారు. వచ్చేవారం వాషింగ్టన్ సందర్శించవలసిందిగా భారత ప్రతినిధి బృందానికి తాము ఆహ్వానం పంపామని ఇరుపక్షాలు ఒక ఒప్పందానికి వస్తాయని ఆయన చెప్పారు.

**S/B - SERGIO GOR**

సర్జీయూ గోర్ నీ భారత్లో అమెరికా రాయ వారిగా నియమించడం పట్ల అమెరికాలో భారత రాయబారి వినయ్ క్వాత్ర హర్షం ప్రకటిస్తూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తనకు అత్యంత సన్నిహితుడు విశ్వసనీయుడైన అనుచరుడిని మన దేశానికి పంపుతున్నారని వ్యాఖ్యానించారు.

**NSD**

------------------------------

**REV NEPAL**

నేపాల్ లో మధ్యంతర ప్రభుత్వంలో ప్రధానమంత్రి నియామకానికి సంబంధించి చర్చలు కొనసాగుతున్నాయి ప్రతినిధులు నేపాల్ సైనిక అధిపతి ఆశిక్ రాజ్ సిగ్దేల్ నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పౌడేల్ మచ్చ ఈ చర్చలు జరుగుతున్నాయి. గత రెండు రోజులుగా నిరంతరాయంగా చర్చించినప్పటికీ ఇంతవరకు ఒక ముగింపుకి రాలేకపోయారు. నేపాల్ సైనిక అధిపతి జనరల్ అశోక్ సిగ్నల్ తో కలిసి అధ్యక్షుడు రామచంద్ర పాదల్ నిన్న రోజంతా ఆ తర్వాత నిన్న రాత్రి ప్రధాన న్యాయమూర్తి సుశీల కర్కి రాజ్యాంగ నిపుణుల సంవత్సరంలో చర్చలు జరిపారు ప్రస్తుత పరిస్థితిలో రాజ్యాంగ పరిధిలోనే పరిష్కారాలు అన్వేషించాలని ఆయన సూచించారు. పార్లమెంటును రద్దు చేయాలా వద్దా అనే చర్చ పై ఏకాభిప్రాయం కుదరలేదు. ఈ ఉదయం తిరిగి చర్చన ప ప్రారంభించారు. మరోపక్క ఖాట్మండు, లలిత్పూర్,

భక్తాపూర్ జిల్లాల్లో ఈ నెల 12వ తేదీ నుంచి నిషేధాజ్ఞలు విధించారు. అనేక ప్రాంతాల్లో కర్ఫ్యూ కూడా విధించడంతో నిత్యవసర సేవలు అందించేందుకు కేవలం ప్రజలకు యూనియన్ ప్రతినిధులకు మాత్రమే అనుమతి ఇచ్చారు.

**NSD**

------------------------------

**ఎన్నికల కమిషన్ – వర్క్ షాప్**

దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రం పాలిత ప్రాంతాల ఎన్నికల అధికారుల కార్యాలయాల మీడియా నోడల్ అధికారులు, సోషల్ మీడియా నోడల్ అధికారుల కోసం భారత ఎన్నికల కమిషన్ ఒక రోజు వర్క్ షాప్ ను న్యూఢిల్లీలో ఈ రోజు నిర్వహిస్తోంది. ఈ వర్క్ షాప్ ను ప్రధాన ఎన్నికల కమిషనర్ గ్యానేశ్ కుమార్ ప్రారంభించారు. ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సందు,వివేక్ జోషి కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఎన్నికల సమయంలో తప్పుడు వార్తలకు వెంటనే వాస్తవాలతో కూడిన సమాధానాలు ఇచ్చేలా అధికారులను సిద్ధం చేయడం, సమాచార వ్యవస్థను బలోపేతం చేయడం ఈ వర్క్ షాప్ ముఖ్య ఉద్దేశం.

**DESK**

-----------------------

**LUCKNOW ACCIDENT**

ఉత్తరప్రదేశ్ లోని లక్నో జిల్లాలో కకోడి ప్రాంతంలో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు చెందిన బస్సు బోల్తాపడడంతో కనీసం ఐదుగురు మరణించారు పదిమంది గాయపడ్డారు నిన్న సాయంత్రం హరిదోయి జిల్లా నుంచి వస్తున్న బస్సు అదుపుతప్పి ఒక వాటర్ ట్యాంకర్ ను ఢీకొని 20 అడుగుల లోతైన గుంటలో పడిపోవడంతో ఈ ప్రమాదం జరిగింది ప్రమాద స్థలంలో రోడ్డు నిర్మాణం పనులు జరుగుతున్నాయని స్థానికులు చెప్పారు లక్నో పోలీస్ కమిషనర్ అమరేంద్ర సింగ్ సింగర్ ఈ ప్రమాదం గురించిన వివరాలు తెలియజేస్తూ ఐదుగురు మరణించారని ధ్రువీకరించారు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రమాదంలో గాయపడ్డ వారికి అన్ని విధాల సహాయం అందించాలని ఆదర్శించారు.

**NSD**

------------------------------

## IMD WEATHER

ఈ రోజు మరఠ్వాడ, నాగాలాండ్, మణిపూర్, మిజోరం మరియు త్రిపురలలో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయనీ భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, బీహార్, ఛత్తీస్‌గఢ్, ఇంటీరియర్ కర్ణాటక మధ్య మహారాష్ట్రలలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఒడిశా, హిమాలయ సానువుల కింది పశ్చిమ బెంగాల్, సిక్కిం, తమిళనాడు పుదుచ్చేరి, కారైకల్, తెలంగాణ, ఉత్తరాఖండ్, విదర్భ, పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లలో కూడా ఇలాంటి పరిస్థితులు ఉంటాయని IMD అంచనా వేసింది. ఈదురుగాలులు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది.

**NSD**

------------------------------

## CRICKET-ASIA CUP

ఆసియా కప్ క్రికెట్ లో బంగ్లాదేశ్ తన ఆసియా కప్ గ్రూప్ బి మ్యాచ్‌లో అబుదాబిలో జరిగిన మ్యాచ్‌లో హాంకాంగ్‌పై ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించడం ద్వారా తొలి టి20 విజయాన్ని నమోదు చేసింది. విజయం కోసం 144 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే ప్రయత్నంలో బంగ్లాదేశ్ 7 ఏడు వికెట్లు, 14 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని చేరుకుంది. లిట్టన్ దాస్ మ్యాచ్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

**NSD**

------------------------------

**VP-OATH:** President Droupadi Murmu today administered the oath of Office of Vice President of India to C P Radhakrishnan at a Swearing-in-Ceremony held at Rashtrapati Bhavan today. Prime Minister Narendra Modi, former President Ram Nath Kovind, Mr C P Radhakrishnan's predecessor Jagdeep Dhankhar, and Union ministers including Amit Shah, Rajnath Singh, J P Nadda, Piyush Goyal, and Nitin Gadkari were present on the occasion. Mr Radhakrishnan emerged victorious in the Vice Presidential elections held on the 9th of this month. NDA nominee Radhakrishnan bagged 452 votes, defeating the I.N.D.I.A. bloc candidate and former Supreme Court Judge B Sudershan Reddy by a margin of 152 votes.

**<><><>**

Prime Minister Narendra Modi will participate in the International Conference on Gyan Bharatam in New Delhi this evening. He will also launch the Gyan Bharatam Portal, a dedicated digital platform to accelerate manuscript digitisation, preservation, and public access, and address the gathering on the occasion. "*The three-day conference began yesterday under the theme "Reclaiming India's Knowledge Legacy through Manuscript Heritage". The Conference has brought together leading scholars, conservationists, technologists and policy experts to deliberate on pathways for revitalising India's unparalleled manuscript wealth and to place it at the heart of a global knowledge dialogue. It also include an exhibition showcasing rare manuscripts and scholarly presentations on critical areas such as manuscript conservation, digitisation technologies, metadata standards, legal frameworks, cultural diplomacy, and decipherment of ancient scripts.*

**<><><>**

In a significant step to enhance India's maritime security, Indian Navy will commission INS Aravali at Gurugram today. In a statement, Defence Ministry said that INS Aravali, named after the Aravali mountain range will strengthen the Navy's information and communication infrastructure. The Naval Base exemplifies supportive and collaborative ethos, working seamlessly with naval units, MDA centres and allied stakeholders. The ceremony will be presided over by Chief of the Naval Staff Admiral Dinesh K Tripathi.

**<><><>**

US ambassador-designate to New Delhi, Sergio Gor has said that India is one of most important relationships America has in the world. While

appearing before Senate for his confirmation hearing, Mr. Gor described India a strategic partner, whose trajectory will shape the region and beyond. He said, he will prioritise deepening defence and security cooperation with India. He also revealed that the US has invited an Indian delegation to visit Washington next week and the two sides are close to a deal. [S/B-SERGIO GOR -34 SECS] Indian Ambassador to US, Vinay Kwatra welcomed Mr. Gor's nomination, saying that President Trump is sending one of his most trusted aides to serve as the next US ambassador to India.

**LUCKNOW ACCIDENT**

At least five people died and more than 10 were injured when a roadways bus overturned in the Kakori area of Lucknow district in Uttar Pradesh. The accident happened late yesterday evening when the bus coming from Hardoi district lost control and collided with a water tanker before plunging into a 20-ft-deep ditch. Road construction work was going on at the site and water was being sprinkled on the stretch when the accident occurred, the locals said.

Police Commissioner, Lucknow, Amrendra Singh Sengar said five people died and 10 were injured in the accident.

Chief Minister Yogi Adityanath has asked the officials to provide every possible help to the affected people.

**IMD WEATHER**

India Meteorological Department (IMD) has forecast heavy to very heavy rainfall over Marathwada , Nagaland, Manipur, Mizoram and Tripura today. Met Department predicted heavy rainfall over Andhra Pradesh, Arunachal Pradesh, Assam, Meghalaya, Bihar, Chhattisgarh, Interior Karnataka and Madhya Maharashtra. The IMD forecast similar conditions over Odisha, Sub Himalayan West Bengal, Sikkim, Tamil
Nadu Puducherry, Karaikal, Telangana, Uttarakhand, Vidarbha and West Uttar Pradesh.

Meanwhile, thunderstorms accompanied by gusty winds and lightning are predicted over
Gangetic West Bengal, Interior Karnataka, Jammu, Kashmir, Ladakh, Gilgit, Baltistan, Muzaffarabad, Odisha, Rayalaseema, Tamil Nadu, Puducherry and Karaikal.

**REV NEPAL**

Dialogue with Gen Z representatives, Nepali Army Chief Ashikraj Sigdel and President of Nepal Ramchandra Paudel for appointing Prime Minister of interim government continued yesterday. Despite continuous dialogue for two days, days were spent waiting for the conclusion.

President Ramchandra Paudel, in coordination with Nepali Army Chief General Ashok Sigdel, held discussions throughout the day and night in the presence of former Chief Justice Sushila Karki and constitutional scholars. Last night, President and speaker Devraj Ghimre met and stressed that in the current situation solutions may be explored within the ambit of the Constitution. So the discussion on whether or not to dissolve the Parliament failed to reach a consensus. Therefore, the discussion is about to begin again today at 9 am.

In Kathmandu, Lalitpur and Bhaktapur districts, prohibitory orders are issued on September 12th to 11:00 am. The curfew is issued from 7:00 pm of September 12 to 6:00 pm of September 13. Essential services can be operated only by public and union organizations. To make the life of the people comfortable, the cost of arrangement of daily consumables will remain open from 6 AM to 11 AM and from 5 PM to 7 PM today.

**CRICKET-ASIA CUP**

In Cricket, Bangladesh registered their first-ever T20 win over Hong Kong by cruising to a seven-wicket victory in their Asia Cup Group B game in Abu Dhabi last night. Chasing 144 runs for victory, Bangladesh reached the target with 7 seven wickets in hand and 14 balls to spare. Earlier, put into bat, Hong Kong scored 143 for 7 in stipulated 20 overs. Bangladesh Skipper Litton Das starred with a fluent 59 off 39 balls, while Taskin Ahmed, Tanzim Hasan Sakib and Rishad Hossain picked up 2 wickets each. Nizakat Khan scored 42 off 40 while Ateeq Iqbal picked up 2 wickets for Hong Kong. Litton Das was adjudged player of the match.